# ఆధునిక వ్యవసాయ పరికరాలు

ఆధునిక వ్యవసాయ పరికరాలు వాడటం వలన ఖర్చు తగ్గడమేకాక సమయం వృధా కాదు. శ్రమ తక్కువగా ఉండి, లాభం పెరుగుతుంది. ఉత్పత్తి కూడా ఎక్కువ చేయవచ్చు. ప్రపంచ వాణిజ్య సంస్థ ఒప్పందం ప్రకారం మన ఉత్పత్తికి విదేశాల్లో గిట్టుబాటు ధర లభించాలంటే ఉత్పత్తుల నాణ్యత పెంచి, ఖర్చు తగ్గించాలి. ఆధునిక వ్యవసాయ పనిముట్లు మరియు యంత్రాల వాడకం దీనికి దోహదం చేస్తుంది.

**దమ్మునాగలి:** ఈ నాగలిని అన్ని రకాల నేలల్లోను ఉపయోగించవచ్చు. తేలిక నేలల్లో చిన్న గిత్తలు కూడా దీనిని లాగగలవు. 75 సెం.మీ. వెడల్పుగల ఈ దమ్ము నాగలితో రోజుకు షుమారు రెండు ఎకరాలను ఒకసారి దమ్ము చేయవచ్చు. ఈ నాగలి మట్టి గడ్డలను పగుల గొట్టటమేగాక నీరు భూమిలోపలికి ఇంకిపోవటాన్ని తగ్గించి సేద్యపు నీటి వాడకాన్ని పొదుపు చేస్తుంది. ఈ దమ్ము నాగలిని ఉపయోగించేటప్పుడు భూమిపైన కనీం 6 సెం.మీ. నీరు ఉండాలి. దీనిని దిగుబాటు నేలలో ఉపయోగించేటపుడుగాని చిన్న గిత్తలతో దమ్ము చేసేటపుడు గాని సీటుపై మనిషి కూర్చోరాదు. గడ్డి, కలుపు మొక్కలు ఎక్కువగా పెరిగిన నేలలో ఉపయోగించాలంటే ముందుగా ఒకసారి పొలాన్ని ఇనుప నాగలితో దున్నాలి. ఈ దమ్ము నాగలిని ఉపయోగించటం వలన దమ్ము చేయటానికయ్యే ఖర్చు తగ్గటమేకాక పని తొందరగా పూర్తి అవుతుంది. దమ్ము నాణ్యత కూడా బాగుంటుంది. ఈ నాగలిని ఉపయోగించేటపుడు దిగుబాటు భూముల్లో బ్లేడ్లను అపుడప్పుడు శుభ్రం చేసుకోవాలి. ధర రూ. 2780/-.

**వరికోత యంత్రం :** ఈ యంత్రం 5 హెచ్.పి. డీజిల్ ఇంజనుతో పనిచేస్తుంది. ఈ యంత్రాన్ని ఒక మనిషి నడుపుతూ ఒక ఎకరా వరి పొలాన్ని 2 గంటల్లో కోయగలడు. ఈ యంత్రంలో క్రింది భాగాన అమర్చబడిన బ్లేడ్లు వరి పొలాన్ని కోయగా, బెల్టులు కోసిన వరిని కుడివైపున వరుసల్లో వేస్తాయి. ఈ యంత్రం నడపటానికి గంటకు ఒక లీటరు డీజిల్ ఖర్చువుతుంది. ఈ యంత్రం నిలబడివున్న వరి పొలాన్ని మాత్రమే కోయగలదు. కోతకు కనీసం వారం రోజులకు ముందు పొలానికి నీరు పెట్టడం ఆపి బాగా ఆరనివ్వాలి. ఈ యంత్రం నడపటానికి ముందు గట్ల వెంబడి కనీసం 50 సెం.మీ వెడల్పుతో వరిని కొడవలితో కోయాలి. ధర రూ. 74,630-99,520.

**పలు పంటలను నూర్చే యంత్రం :** ఈ యంత్రాన్నుపయోగించి పలు పంటలను నూర్చి, విత్తనాన్ని జల్లెడ పట్టి, మంచి విత్తనాన్ని వేరుచేసుకోవచ్చు. ముఖ్యంగా వరి, గోధుమ, జొన్న మరియు మొక్కజొన్న పంటలకు ఇది చాలా ఉపయోగం. వేరు వేరు పంటలు నూర్చటానికి ఈ యంత్రంలోని కొన్ని భాగాలను తగు విధంగా సవరించాలి. వరి, గోధుమ పంటలను నూర్చటానికి ఈ యంత్రంలోనికి కంకులతో బాటు మొక్కలను వేయవచ్చు. జొన్న, మొక్కజొన్న కంకులను మాత్రమే ఈ యంత్రంలోనికి వేయాలి. వరి నూర్చినపుడు, వరిగడ్డి ఏ మాత్రం పాడవకుండా పశువులు తినటానికి అనుకూలంగా వుంటుంది. ఈ యంత్రం నడపటానికి 7.5హెచ్.పి.విద్యుత్ మోటారుగాని, డీజిల్ ఇంజను గాని వుపయోగించవచ్చు. ఈ యంత్రం గంటకు 6 నుండి 10 క్వింటాళ్ళ వరి, 4 నుండి 10 క్వింటాళ్ళ గోధుమ, 10 నుండి 15 క్వింటాళ్ళ జొన్న, 15 నుండి 20 క్వింటాళ్ళ మొక్కజొన్నను నూర్చుతుంది. ధర రూ. 89,560/-.

**ఎరువు, విత్తనం ఒకేసారి వేసే పరికరం(ఎద్దులతో నడిచేది) :** దీని సహాయంతో పలు పంటలను ఎరువుతో సహా విత్తుకోవచ్చు. జొన్న, మొక్కజొన్న, వేరుశెనగ మరియు ఆముదం లాంటి విత్తనాన్ని తేలికగా విత్తుకోవచ్చు. వేరు వేరు పంటలను విత్తటానికి ఆయా పంటలకు సంబంధించిన రోలర్లను మార్చుకోవాలి. పంటలను బట్టి సాళ్ళ మధ్య దూరాన్ని మార్చుకొనే ఏర్పాటు ఉంది. ఒకేసారి 3 సాళ్ళ వరకు విత్తనం, ఎరువు వేసుకోవచ్చు. సాళ్ళ మధ్య దూరం 30 సెం.మీ.ల నుండి 90 సెం.మీ.ల వరకు మార్చుకోవచ్చు. దీని సహాయంతో రోజుకు రెండున్నర ఎకరాల్లో విత్తనం మరియు ఎరువు ఒకేసారి వేయకోవచ్చు. ఈ పరికరాన్నుపయోగించటానికి ముందు భూమిని బాగా దున్ని తయారుచేయాలి. ఈ పరికరాన్ని ఒక జత ఎద్దులు సుళువుగా లాగుతాయి. పవరు టిల్లరుకు కూడ తగిలించి విత్తుకోవచ్చు. గింజలు, ఎరువు సక్రమంగా పడచున్నది లేనిది అప్పుడప్పుడు చూసి సరిచేసుకోవాలి. **ధర రూ.8,000/-.**

**ఎరువు, విత్తనం ఒకేసారి వేసే పరికరం(ట్రాక్టరుతో నడిచేది):** దీని సహాయంతో పలు పంటలను ఎరువుతో సహా విత్తుకోవచ్చు. జొన్న, మొక్కజొన్న, వేరుశనగ మరియు ఆముదం లాంటి విత్తనాన్ని తేలికగా విత్తుకోవచ్చు. వేరు వేరు పంటలను విత్తటానికి ఆయా పంటలకు సంబంధించిన రోలర్లను మార్చుకోవాలి. పంటలను బట్టి సాళ్ళ మధ్య దూరాన్ని మార్చుకోవచ్చు. ఒకేసారి 9 సాళ్ళ వరకు విత్తనం మరియు ఎరువు వేసుకోవచ్చు. ఈ పరికరాన్ని ట్రాక్టరు కల్టివేటరుకు బిగించి 35 హెచ్.పి. ట్రాక్టరుతో నడపాలి. ఈ పరికరంతో రోజుకు ఏడున్నర ఎకరాల వరకు విత్తనం మరియు ఎరువు వేసుకోవచ్చు. విత్తేటప్పుడు గింజలు, ఎరువు సక్రమంగా పడుతున్నది లేనిది చూసి సరిచేసుకోవాలి. **ధర రూ.35,000/-.**

**వేరుశనగ కాయలను విడదీసే యంత్రం :** ఈ యంత్రం 2 హెచ్.పి. విద్యుత్ మోటరు సహాయంతో నడుస్తుంది. పొలాన్నుంచి తీసిన పంటను ఎండబెట్టనవసరం లేకుండా వెంటనే ఈ యంత్రం సహాయంతో కాయలను వేరుచేయవచ్చు. ఈ యంత్రం నడిచేటపుడు వేరుశెనగ మొక్కలను అందించటానికి, యంత్రంలో ఉంచటానికి, విడదీసిన వేరుశనగ కాయలను ప్రోగుచేయటానికి ఐదుగురు కూలీలు కావాలి. ఈ యంత్రం కాయలను పూర్తిగా విడదీస్తుంది. కాయ పగలదు. కాయలను విడదీయగా మిగిలిన మొక్కలు ఏ మాత్రం పాడుకావు గనుక పశువుల దాణాగా ఉపయోగించుకోవచ్చు. ఈ యంత్రం నందు పనిచేసే కూలీల చేతులు యంత్రానికి తగలకుండా జాగ్రత్త పడాలి. తాము కట్టుకొన్న బట్టలు యంత్రంలో తిరిగే భాగాలకు తగలకుండా జాగ్రత్త పడాలి. **ధర రూ.18,040/-.**

**వేరుశనగ కాయలను వలిచే పరికరం :** ఈ పరికరం సహాయంతో వేరుశనగ కాయలనుండి గింజలను వేరు చేసుకోవచ్చు. ఒక మనిషి సులభంగా దీనిని నడుపగలడు. ఒకేసారి 3 కిలోల కాయలను వేసి గింజలను వేరు చేసుకోవచ్చు. తొక్కలను, విత్తనాన్ని చెరగటం ద్వారా వేరు చేసుకోవాలి. గింజలు పగులుతుంటే జల్లెడకు ఇనుప దిమ్మెలకు మధ్య దూరాన్ని సరిచేసుకోవాలి. **ధర రూ. 750/-.**

**ప్రొద్దుతిరుగుడు పూలు/మొక్కజొన్న కంకులను నూర్పిడి చేసే యంత్రం :** ఈ యంత్రం 5 హెచ్.పి. మోటరు సహాయంతో పనిచేస్తుంది. ఈ యంత్రం ప్రొద్దు తిరుగుడు పూలను/మొక్కజొన్న కంకులను నూర్చుటమేగాక జల్లెద పట్టి మంచి విత్తనాలను వేరుచేస్తుంది. ఈ యంత్రం ముగ్గురు కూలీల సహాయంతో ఒక గంటలో 3క్వింటాళ్ళ మొక్కజొన్న కంకులను నూర్పిడి చేయగలదు. ఈ యంత్రంతో నూర్చటానికి ముందు ప్రొద్దుతిరుగుడు పూలను/ మొక్కజొన్న కంకులను బాగా ఎండబెట్టాలి. **ధర రూ.65,930/-.**

**ఆముదం కాయలు నూర్చే యంత్రం :** ఈ యంత్రం ఆముదం కాయలను నూర్చుటమే గాక గింజలను జల్లెద బట్టి శుభ్రపరచిన గింజలను ఇస్తుంది. గంటకు 200 నుండి 300 కిలోల గింజలను వలచవచ్చు. బాగా ఎండబెట్టిన కాయలను మాత్రమే ఈ యంత్రంలో వేయాలి. 3.0హెచ్.పి. మోటారుతో నడుస్తుంది. ఈ యంత్రంలో గింజలు పగలటంగాని లేక కాయలు పూర్తిగా నూర్పిడి కానపుడు గాని సిలెండరు, కాన్నేవ్ మధ్య దూరాన్ని మార్చుకొనే సౌకర్యం ఉన్నది. **ధర రూ. 23,640/-, 5-హెచ్.పి. 40,880/-.**

**గింజలను శుభ్రం చేసే యంత్రం :** ఈ యంత్రం 3.0హెచ్.పి. మోటారుతో నడుస్తుంది. ఆయా పంటలను బట్టి దీనిలోని జల్లెడలను మార్చుకోవాలి. దీని సహాయంతో పంటను బట్టి 3 నుండి 6 క్వింటాళ్ళ ధాన్యం శుభ్రం చేసుకొనవచ్చు. వరి ధాన్యాన్ని శుభ్రం చేసేటపుడు అప్పుడప్పుడు హాపర్‌ను శుభ్రం చేస్తుండాలి.**ధర రూ.26,000/-.**

**బూమ్ స్ప్రేయరు :** వరి కోత యంత్రంలో కొన్ని మార్పులు చేసి బూమ్‌స్ప్రేయరు రూపొందించబడింది. వరుసల్లో విత్తిన/నాటిన అన్ని మెట్ట పంటలలో(45 రోజులలోపు) ఈ యంత్రాన్నుపయోగించి పురుగు మందులను పిచికారి చేయవచ్చు. ఇందులో 14 నాజిల్లు అమర్చబడి ఒకేసారి 6 మీటర్ల వెడల్పుతో మందు చల్లబడుతుంది. స్ప్రేయింగు చేయవలసిన పంట ఎత్తును బట్టి, పంట వరుసల దూరాన్ని బట్టి నాజిల్ ఎత్తును(30 సెం.మీ. -60 సెం.మీ.) నాజిల్ల మధ్య దూరాన్ని మార్చుకొనవచ్చు. ఈ యంత్రాన్నుపయోగించి రోజుకు షుమారు 4 హెక్టార్ల పొలంలో మందు చల్లవచ్చు. **ధర రూ.36,380/-.**

**మాగాణి భూమి చదును చేసే యంత్రం (ట్రాక్టరుతో):** ఇది ట్రాక్టరు సహాయంతో నడుస్తుంది. ఇది ట్రాక్టరు వెడల్పును మరియు కేజ్ వీల్స్ వెడల్పును కవరు చేస్తుంది. లెవలింగ్ బ్లేడు ఎత్తును మరియు బ్లేడు యొక్క వాలును $0^0$ నుండి $90^0$ వరకు ట్రాక్టరు హైడ్రాలిక్ లివరు సహాయంతో మార్చుకొనవచ్చు. ఈ యంత్రం సహాయంతో మాగాణి భూమిని తక్కువ సమయంలో చక్కగా చదును చేసుకొనవచ్చు. రోజుకు షుమారు 2 హెక్టార్ల పొలం చదును చేసుకొనవచ్చు. దీనిని బాగా దమ్ము చేసిన తరువాతనే ఉపయోగించాలి. దీనిని ఉపయోగించేటపుడు పొలంలో పలుచగా నీరు ఉంచాలి. గట్ల దగ్గర మరియు మలుపుల వద్ద మనుషుల సహాయంతో చదును చేసుకోవాలి. **ధర రూ. 20,000/-.**

**కోనోవీడరు :** ఈ పరికరం ఐ.ఆర్.ఆర్.ఐ.(IRRI))వారిచే రూపొందించబడింది. సాళ్ళలో నాటిన మరియు 'శ్రీ' పద్ధతిలో సాగుచేసిన వరి పొలంలో కలుపు తీయుటకు సమర్ధవంతంగా పనిచేస్తుంది. ఈ పరికరం పనిచేసేందుకు తగు మోతాదులో నీరు వుండాలి. లేని ఎడల వీడరుకు మట్టి చుట్టుకొని సరిగా పనిచేయదు. దీనితో రోజుకు అర ఎకరంలో కలుపు తీసుకోవచ్చు. **ధర రూ. 1,340/-.**

**మార్కరు :** ఈ పరికరంతో 'శ్రీ' పద్ధతిలో వరినాటేందుకు కావలసిన గుర్తులను(గీతలను) పొలంలో గీసుకోవచ్చు. ఎటు చూసిన 25.0 సెం.మీ. దూరంలో గుర్తులు ఏర్పడతాయి. దీని పొడవు 2.0 మీ. ఒకేసారి 8 సాళ్ళలో గుర్తులు చేసుకోవచ్చు. ఈ పరికరంతో రోజుకు నాలుగు ఎకరాల్లో గుర్తులు చేసుకోవచ్చు. **ధర రూ.1130/-.**

**రోటావేటరు :** ఈ పరికరం మెట్టనేలల్లో మెట్ట దుక్కికి మరియు మాగాణి భూముల్లో దమ్ము చేసేందుకు మిక్కిలి ఉపయోగపడుతుంది.ప్రత్యేకంగా మెట్ట నేలల్లో గడ్డలు లేకుండా మెత్తటి దుక్కి చేయాలి. ఇది 35.0 లేదా అంతకు ఎక్కువ హెచ్.పి.(H.P) ట్రాక్టరుతో పనిచేస్తుంది. దీనికి అమర్చిన రోటావేటరుతో 5 వరుసల్లో బ్లేడ్లు ఉంటాయి. ఈ రోటావేటరు, ట్రాక్టరు పి.టి.ఒ(P.T.O) ద్వారా పనిచేస్తుంది. రోజుకు 6-7 ఎకరాల్లో దుక్కిగాని, దమ్ముగాని చేసుకోవచ్చు. **ధర రూ. 83,720-1,02,860/-.**

పొలం దమ్ము చేసేందుకు దేశవాళి పద్ధతి బదులు ఎ.ఎన్.జి.ఆర్.ఎ.యు దమ్ము నాగలి ఉపయోగిస్తే దమ్ము చేయటానికయ్యే ఖర్చులో 50 శాతం తగ్గుతుంది. అదేవిధంగా మెట్ట పొలం దుక్కిచేయటంలో దేశవాళి పద్ధతికంటె ఇనుప నాగలి వాడిన యెడల 30 శాతం ఖర్చు తగ్గుతుంది. దుక్కి నాణ్యత బాగుంటుంది. మెట్ట పైర్లు విత్తడంలో ఎ.ఎన్.జి.ఆర్.ఎ.యు. మెకానికల్ గొఱ్ఱు వాడితే 80శాతం ఖర్చు తగ్గుతుంది. పని గంటల శాతం 80 వరకు తగ్గుతుంది. ఎరువు, గింజ ప్రక్క ప్రక్కన పడటం వలన దిగుబడి పెరుగుతుంది. అంతర కృషికి 3 సాళ్ళ దంతి వాడితే ఖర్చు బాగా తగ్గుతుంది. అదేవిధంగా పురుగు మందులు చల్లేందుకు ఎ.ఎన్.జి.ఆర్.ఎ.యు. బూమ్ స్ప్రేయర్ వాడటం వలన ఖర్చు 40 శాతం తగ్గుతుంది. పని గంటల్లో 85 శాతం తగ్గుతుంది. మందు సరిగా పిచికారి చేయబడి పురుగు సమగ్రవంతంగా నివారణ అవుతుంది. కోత కోసి, నూర్పిడి చేసేందుకు వరికోత యంత్రం, వరి నూర్పిడి యంత్రం ఉపయోగిస్తే 50శాతం ఖర్చు తగ్గించవచ్చు. అదేవిధంగా కంబైను ఉపయోగించిన యెడల ధాన్యం యొక్క నాణ్యత బాగుండి ధాన్యం దిగుబడిలో నష్టం ఉండదు.

**మొక్కజొన్న కండెలను పైపొర తీసి నూర్చు యంత్రము :** ఈ యంత్రము 35.0 హెచ్.పి. ట్రాక్టరు పి.టి.ఒ ద్వారా పనిచేయును. ఈ యంత్రములో బాగుగా ఎండిన మొక్కజొన్న కండెలను పై పొరను తీయకుండా వేసిన ఎడల పై పొరను తీసి గింజలను నూర్చును. కండెల యొక్క తేమశాతము ఎక్కువ వున్న ఎడల యంత్రములో చుట్టుకుని పోవును. ఈ యంత్రములో కండెల నుండి పైపొరను తీయుటకు, నూర్చుటకు మరియు గింజలను శుభ్రము చేయుటకు తగిన అమరిక కలదు. ఈ యంత్రము ద్వారా గంటకు 450-650 కిలోల గింజలను నూర్చవచ్చును. దీనితో నూర్చుకొన్న యెడల 85 శాతము వరకు లేబరు ఆదా చేసుకొనవచ్చు. ధర **రూ.37,000/-.**

**జట్రోపాకాయలను నూర్చు యంత్రము :** ఈ యంత్రము ద్వారా బాగుగా ఎండి జట్రోపాకాయల నుండి గింజలను నూర్చుకొనవచ్చును. ఇది 2.0 హె.పి. కరెంటు మోటారుతో పనిచేయును. దీనిలో కాయలను నూర్చుటకు మరియు గింజలను శుభ్రము చేయుటకు తగిన అమరిక కలదు. గంటకు 600 కె.జి.ల గింజలను నూర్చుకొనవచ్చును. ఈ యంత్రము వుపయోగించిన ఎడల 90శాతము లేబరు ఆదా చేసుకొనవచ్చును. ఒక హెక్టారు పొలములోని గింజలను నూర్చుటకు షుమారు **రూ.660/- అగును. ధర రూ. 85,200/-.**

**పవరు టిల్లరు లెవలింగ్ బ్లేడు :** పవరు టిల్లరు కలిగిన రైతులు దీనిని ఉపయోగించి మాగాణి భూములను దుమ్ము చేసిన తరువాత భూమిని లెవల్ చేసుకొనవచ్చును. దీనితో గంటకు 0.12 హెక్టారుల పొలము లెవలు చేసుకొనవచ్చును. హెక్టారు పొలము లెవలు చేయుటకు షుమారు రూ.600/- అగును.**ధర రూ.5,000/- (పవరుటిల్లరు ఖరీదు కాకుండ).**

**ట్రాక్టరుతో నడచు దమ్ముచేయు మరియు లెవలు చేయు పరికరము:** ఈ పరికరము 35.0 హెచ్.పి. ట్రాక్టరుతో నడుచును. ఈ పరికరమునుపయోగించి బాగుగా దున్ని నీళ్ళుపెట్టిన భూమిలో దమ్ము చేసుకొనవచ్చును మరియు భూమిని లెవలు చేసుకొనవచ్చును. దీనితో గంటకు 0.35 నుండి 0.38 హెక్టారుల భూమిని దమ్ము చేసి లెవలు చేసుకొనవచ్చును. **ధర రూ. 45,000/-(ట్రాక్టరు ఖరీదు అదనం).**

**వరి విత్తు సాధనము:** ఈ యంత్రము ద్వారా 8 సాళ్ళలో మొలకెత్తిన వరి విత్తనమును జల్లవచ్చును. దీనిని వుపయోగించిన ఎడల వరినారు పెంచుట, నాటుట మొదలైన పనులను నివారించవచ్చును. ఒక మనిషి యంత్రము లాగుటకు మరి ఒకరు వరి విత్తులు నింపుటకు కావలెను. దీనితో గంటకు 0.25 ఎకరము వరి విత్తుకోవచ్చును. **ధర రూ. 6,400/-.**

**ఎనిమిది(8) సాళ్ళ వరినాటు యంత్రము:** ఈ యంత్రముతో ఒకేసారి 8 సాళ్ళలో వరినాటుకోవచ్చును. ఈ యంత్రము 4 హెచ్.పి. డీజిల్ ఇంజనుతో నడుచును. ఇది చైనా దేశములో తయారు చేయబడినది ఈ యంత్రముకు తప్పనిసరిగా చాపనారు ప్లాస్టిక్ షీట్‌ను ఉపయోగించి పెంచవలెను. దీని బరువు 320 కేజీలు. దీనితో సాళ్ళు వరుసకు వరుసకు మధ్య 23.8 సెం.మీ. మరియు హిల్‌కు హిల్‌కు మధ్య 140 మరియు 170 సెం.మీ.గా వేసుకొనుటకు వీలు కలదు. ఈ యంత్రంతో రోజుకు 4 ఎకరములు నాటుకోవచ్చును. **ధర రూ.1,75,000/-.**

**వరికోయు యంత్రము :** ఈ యంత్రము రెండు విధాలుగా లభ్యమగుతున్నది. గింజలు నిలవు చేసుకొనుటకు మరియు నిలువ చేసుకోలేని విధము. ఇది 50 గాని 66 హెచ్.పి. డీజిల్ ఇంజన్‌తో నడుచును. ఈ యంత్రముతో గంటలకు 1 ఎకరము పొలం కోయవచ్చును. ఈ యంత్రము వాడటం వలన రైతుకు ఎకరానికి రూ.1,150 నుండి 1,500 వరకు ఆదా అగును. **ధర రూ. 14,00,000/- నుండి 23,00,000/-.**

**వ్యవసాయ యంత్ర పరికరాలు(లభించు) తయారుచేసే సంస్థల చిరునామాలు:**

1. మేనేజరు(ఇంప్లిమెంట్స్), ఎ.పి.ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్, ఆగ్రోభవన్, 10-2-3, ఎ.సి. గార్డ్స్, హైదరాబాద్-500 004. ఫోన్ నెం. 23314246, 23391331.
2. విశ్వకర్మ ఇండస్ట్రీస్, ప్లాట్ నెం.5, రోడ్ నెం.6, ఇండస్ట్రియల్ ఎస్టేట్, కాటేదాన్, హైదరాబాద్-500 007, ఫోన్ నెం.24361482
3. విశ్వకర్మ ఇంజనీరింగ్ కంపెనీ, ప్లాట్ నెం.138, రోడ్ నెం.26, ఇండస్ట్రియల్ ఎస్టేట్, కాటేదాన్, హైదరాబాద్-500 077, ఫోన్ నెం.24361719
4. అరుణా ఇండస్ట్రీస్, 118-బి, ఇండస్ట్రియల్ ఎస్టేట్, కాటేదాన్, హైదరాబాద్-500 077, ఫోన్ నెం.24362338, 24360486.

5. కర్షక్ ఇండస్ట్రీస్, 18-3014, ఛత్రినాక, లాల్‌దర్వాజ, హైదరాబాద్-500 253, ఫోన్ నెం.24384680, 24382841
6. కర్షక్ అండ్ సన్స్, షాప్ నెం.42, ఆల్‌కరీం ట్రేడ్ సెంటర్, యం.జి. రోడ్డు, సికింద్రాబాద్- 500 003, ఫోన్ నెం.27542315
7. మెకిన్స్ అగ్రోప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం.30, ఐ.డి.ఎ.గాంధీనగర్, బాలానగర్, హైదరాబాద్-500 037, ఫోన్ నెం.23085959
8. ఇన్‌కాన్ ఇంజనీర్స్ లిమిటెడ్, బి6/3, ఐ.డి.ఎ.,ఉప్పల్, హైదరాబాద్ - 500 039. ఫోన్ నెం.27204034, 27201271
9. బోయిస్ టౌన్, జహానుమ, హైదరాబాద్, ఫోన్ నెం.24464511
10. రైట్ సెట్ ఇండ్రస్టీస్, గుడివాడ, క్రిష్ణా జిల్లా, ఫోన్ నెం.0864-2439976
11. మోడరన్ ఆర్క్ వెల్డింగ్ వర్క్సు, 16-256-7/1, యస్.యస్.పురం, గుడివాడ, క్రిష్ణాజిల్లా.
12. రవి ఇంజనీరింగ్ వర్క్స్, ఆర్.యస్.రోడ్డు, నంద్యాల, కర్నూలు జిల్లా. ఫోన్ నెం.08514-244169.
13. భాస్కర్ ఇంజనీరింగ్ వర్క్స్, ఆర్.యస్.రోడ్డు,నంద్యాల, కర్నూలు జిల్లా. ఫోన్ నెం.08514-08514-244169.
14. కుమార్ ఇంజనీరింగ్ వర్క్స్, బనగానపల్లి రోడ్డు, కోయిలకుంట్ల, కర్నూలు జిల్లా.
15. మహబూబ్ ఇంజనీరింగ్ వర్క్స్, యన్.హెచ్.-6, నంద్యాలరోడ్డు, తాడిపత్రి, కర్నూలు జిల్లా.
16. రసూల్ ఇంజనీరింగ్ వర్క్స్, గుంతకల్, అనంతపూర్ జిల్లా.
17. ఇందిరా ఇంజనీరింగ్ వర్క్సు, తపోవనం బైపాస్ రోడ్డు, అనంతపురం ఫోన్ నెం.9440-221252
18. బాలాజీ ఇంజనీరింగ్ వర్క్సు, ఆర్.టి.సి. బస్సు స్టాండ్ దగ్గర, అనంతపూర్.
19. జిలానీ ఇండస్ట్రీస్, ఆత్మకూర్, అనంతపూర్ జిల్లా, ఫోన్ నెం.250080
20. శ్రీనివాస ఇంజనీరింగ్ వర్క్సు, బళ్ళారిరోడ్డు, కర్నూలు. ఫోన్ నెం.259472
21. యస్‌డీఆర్ ఎంటర్ ప్రైజెస్, 9/21, పి.యస్.రోడ్డు, చంద్రగిరి-511 001, ఫోన్ నెం.0877-3120970
22. జ్యోతి ఇండస్ట్రీస్, పలమనేరు రోడ్డు, చిత్తూరు. ఫోన్ నెం.9849466729
23. నవ్య అగ్రో ఇండస్ట్రీస్, 1-3/12, పామర్రు రోడ్డు, రైల్వే గేటు దగ్గర, గుడివాడ- 521 301, క్రిష్ణా జిల్లా. ఫోన్ నెం. 08674-244597.
24. వి.ఎస్.టి. టిల్లర్స్, ట్రాక్టర్స్ లిమిటెడ్, పి.బి.నెం.4801, మహదేవపుర పి.ఓ., వైట్ ఫీల్డ్ రోడ్, బెంగళూరు-560 048, ఫోన్ : 080-28518065/6/7
25. వరుషప్రియ ఆగ్రోటెక్ ప్రై లిమిటెడ్, ఆగ్రో మెషినరి డివిజన్, 195, 7వ క్రాస్, ఫస్ట్ స్టేజ్, ఇందిరానగర్, బెంగళూర్-560 038, ఫోన్ :080-25250397

వ్యవసాయ పరికరాలు మరియు యంత్రాలపై మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన చిరునామా:

**"ప్రిన్సిపల్ సైంటిస్ట్(అగ్రి ఇంజనీరింగ్), వ్యవసాయ పరికరాలు మరియు యంత్రాల విభాగం, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాజేంద్రనగర్, హైద్రాబాద్-500 030"**

ఫోన్ నెం.040-24018277 లేదా 040-24015011 ఎక్స్‌టెన్షన్-438